జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :305 పేజీలు 8 వెల : 5 గురువారం 10 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా

# కుట్రలు

**వివిధ సంస్థలకు మెయిళ్లు పంపడంపై సిఎం సీరియస్**

**విచారణ జరిపిస్తామని కేబినేట్ భేటీలో వెల్లడి**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొ-ద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు

ఈ మెయిళ్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు.

దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

## జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

విధ్వంసకర రాజకీయాలకు పెట్టింది పేరు

మామిడిరైతులపై మొసలి కన్నీరు

ప్రభుత్వం అండగా నిలి-చిన తరవాత డ్రామాలు

మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం.

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

**వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు**

**9మంది మృతి..పలువురికి గాయాలు**

నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి.



## అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం



దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ

హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ

మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ

ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల

ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

## కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు



**న్యూఢిల్లీ:** సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగుతున్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు ఆయన మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. ఐదేళ్ల పాటు- తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు.

## మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**కనీస ధరలు చెల్లించకుండా మోసం**

**ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా**

**రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి**

**బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్**

రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.



## జగన్‌తో కలసి తెలంగాణకు

# మరణశాసనం

ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు

జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్

బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్

ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.





## ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం

రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం

హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు



## నమీబియా పర్యటనలో మోడీ

ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

ఉదయం న్యూస్

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం




**హైదరాబాద్:** గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్‌ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో.

రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# నమీబియా పర్యటనలో మోడీ



న్యూఢిల్లీ:నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.



# జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

అమరావతి: రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాకటలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్దమని అన్నారు.

బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు.

# మామడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం



చిత్తూరు:మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు-ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

# ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం



న్యూఢిల్లీ: రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం




అహ్మదాబాద్: గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం




అమరావతి: ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# కార్మికులపై ఉక్కు పాదం మోపుతున్న మోడీ

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అంగనవాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,గ్రామీణ ఉపాధి హామీ పథకం దినాలను 200 రోజులు పెంచాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మైదుకూరు తాసిల్దారి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ %MRO% గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా %CITU% జిల్లా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి

**SFI జిల్లా అధ్యక్షుడు రాహుల్ మాట్లాడుతూ,**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన 11 సంవత్సరాలు పూర్తయింది కానీ ఇప్పటికీ మోడీ ప్రభుత్వం అమెరికా ట్రంప్ చేతిలో కీలుబొమ్మలాగా ఉంది, తద్వారా దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెడుతుంది, కార్మికులపై ఉక్కు పాదం మోపుతూ దేశంలోని కార్మికుల హక్కులను కాలరాస్తూ, కాబట్టి కార్మికుల చట్టాలను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అసంఘటిత రంగం కార్మికులకు శాశ్వత సమగ్ర చట్టం చేయాలని విద్యుత్ సంస్థలను ప్రైవేటు కరణ ఆపాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 12వ పిఆర్సి కమిటీ నిర్మించాలని వ్యవసాయ పంటలకు స్వామినాథన్ సిఫారసులు మేరకు మద్దతు ధర కల్పించాలని బిల్డింగ్ హమాలీ రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డును తొలగించాలని ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని చేయాలని అలాగే సమాన పనికి సమాన వేతనం కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల విభజన హామీల భాగంగా కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికీ ఆచరణలో లేని పరిస్థితి ఇలాగ అనేక రూపాల్లో కడప జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుంది కాబట్టి వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు, దేశం మొత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఏకతాటిపై వచ్చి సార్వత్రిక సమ్మెను గణ విజయం చేయడం జరిగింది, కార్మికుల హక్కులను పరిరక్షించకపోతే, రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తారని వారన్నారు, ఈ కార్యక్రమంలో మైదుకూరు అంగనవాడి వర్కర్ నాయకులు భారతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు ధనలక్ష్మి,వెంకట సుబ్బమ్మ,లక్ష్మీదేవి ప్రేమ లలిత ,వరలక్ష్మి లక్ష్మీదేవి ,అనూష ,వేదమ్మ ,సుమతి,రాధిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జహా మొదలైనవారు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి ప్రయోగం



నంద్యాల జిల్లాలో జనావాసాల మధ్య దొరికిన నాలుగు పులి పిల్లలు ప్రస్తుతం తిరుపతి జూలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ మూడు పులి పిల్లల్ని నల్లమల అభయారణ్యానికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ ఎన్‌క్లోజర్లను ఏర్పాటు చేసి పులి పిల్లలకు వేటాడటం నేర్పించేందుకు తీసుకెళ్లనున్నారు. ఈ మేరకు అక్కడ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి ప్రయోగాత్మకంగా దీనిని చేపట్టారు. నంద్యాల జిల్లాలో తల్లి నుంచి విడిపోయి తిరుపతి జూ పార్క్‌లో ఆశ్రయం పొందుతున్న పులి పిల్లలకు సంబంధించి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ పులి పిల్లల్ని అతి త్వరలో నల్లమల అడవిలో వదిలిపెట్టనున్నారు. తల్లినుంచి తప్పిపోయి జనారణ్యంలో దొరికిన పులి కూనలకు నల్లమల అభయారణ్యంలోని ఇతర జంతువులను వేటాడటం నేర్పించేందుకు భారీ టైగర్ ఎన్‌క్లోజర్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. 14 నెలల క్రితం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురంలో నాలుగు పులి పిల్లలు తల్లి నుంచి విడిపోయా యి. ఈ పిల్లల్ని గమనించిన స్థానికులు రక్షించారు.. తల్లికి దగ్గర చేసేందుకు ప్రయత్ని ంచినా కుదరలేదు. దీంతో అటవీ శాఖ సిబ్బం ది పులి పిల్లలను తిరుపతిలోని వెంకటేశ్వర జూ పార్కుకు తరలించి సంరక్షిస్తున్నారు. ఆరోగ్యం విషమించి ఓ పులిపిల్ల చనిపోగా.. మిగిలిన పులి పిల్లలకు రుద్రమ్మ, హరిణి, అనంతగా నామకరణం చేశారు. మూడు పిల్లలు పెరిగి పెద్దవవుతుం డటంతో వాటిని అటవీ వాతావరణంలో వదిలి పెట్టేందుకు అటవీ శాఖ నిర్ణయం తీసుకోవటంతో అందు కు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత తిరుపతి జూ పార్కులో ఉన్న పులి పిల్లలు వేటాడే సహజసిద్ధ గుణాన్ని మరిచిపో యి జూ అధికారులు అందజేసే ఆహారంతోనే జీవిస్తున్నాయి. వాటిని జూ పార్కు నుంచి తరలించి నేరుగా అభయారణ్యంలో వదిలి పెడితే అవి ప్రమాదాల బారినపడే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే వాటిని ఎన్‌క్లోజర్లలో ఉంచుతారు. స్వతహాగా కొన్ని వన్యప్రాణులను వేటాడి ఆహారాన్ని అవి సేకరించుకోగలిగేలా చూస్తారు. పులి పిల్లలు వేట నేర్చుకోవటం కోసం కాకినా డ నుంచి ప్రత్యేకంగా 37 చారల దుప్పులను నల్లమలకు తరలించి వాటిని ఎన్‌క్లోజర్లలో సంరక్షిస్తున్నా రు. కొద్దిరోజుల అనంతరం వీటిని పులుల కోసం ఏర్పాటు చేసిన ఎన్‌క్లోజర్లలో వదలటం ద్వారా పులులకు వేటాడటాన్ని అలవాటు చేస్తారు. అవి వ్యక్తిగతంగా 50 వన్యప్రాణులను వేటాడిన తరువాత వాటి శక్తి యుక్తులను గుర్తిస్తారు. తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా పులి పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ప్రయోగాత్మ కంగా కొర్రప్రోలు రేంజి పరిధిలోని పెద్దపెంటలో ఏర్పాటు చేశారు. తిరుపతి జూలో పెరుగుతున్న పెద్దపులులు సహజసి ద్ధంగా వాటి ఆహారాన్ని అవి వేటాడగలిగేలా చేయటంతోపాటు అనాథలైన, తీవ్ర గాయాల పాలైన పెద్దపులులను ఇక్కడి నర్సరీ ఎన్‌క్లోజర్ లలో పెట్టి సంరక్షిస్తారు. పులుల సంరక్షణకు అక్కడి వాతావరణం అనుకూలంగా ఉండటం తో 15 హెక్టార్లలో ప్రత్యేకమైన ఎన్‌క్లోజర్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ కేంద్రంలో పులులను సంరక్షించేందుకు వెటర్నరీ వైద్యులు ఎన్‌క్లోజర్ల దగ్గర అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. వేసవిని తట్టుకునే లా ఎన్‌క్లోజర్ చలువ పందిళ్లు వేసి నీటిని వెదజల్లేలా స్ప్రింక్లర్లను ఏర్పాటు చేశారు. ఆహారం కోసం వినుకొండ, మార్కాపు రం ప్రాంతాల నుంచి సుబాబుల్, బుల్ ఫీడ్‌ను రప్పించి ఆహారంగా వేస్తున్నారు. చారల దుప్పులు సంతానోత్పత్తి చేసేలా పెద్దదోర్నాల రేంజి పరిధిలోని తుమ్మలబైలు వద్ద ఒక ఎన్‌క్లోజర్, నెక్కంటి రేంజి పరిధిలో మరో రెండు ఎన్‌క్లోజర్లను సిద్ధం చేస్తున్నారు.

## భద్రాచలం ఈఓపై దాడి ఖండించిన: మంత్రి తుమ్మల

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



భద్రాచలం ఈఓపై దాడి ఖండించిన మంత్రి తుమ్మల

భద్రాచలం రామాలయ ఈఓ రమాదేవిపై, ఏపీలోని పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన భూ ఆక్రమణదారులు దాడి చేయడాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. ఈఓను, ఫోన్‌లో పరామర్శించిన ఆయన ఈ ఘటన దురదృష్టకరమని అన్నారు. దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆలయ భూముల విషయంలో ఇరు రాష్ట్రాలు చర్చించి దేవాలయానికి చెందేలా చర్యలు తీసుకుంటారని, ఆ భూములు దక్కితేనే ఆలయ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## రాష్ట్ర అభివృద్ధి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

## బద్వేలు టిడిపి ఇన్చార్జి రితీస్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలోని పోరుమామిళ్ల రోడ్డు చాకలి వీధి లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి యువనాయకుడు రితేష్ కుమార్ రెడ్డి..టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వెంగలిరెడ్డి.టీడీపీ నాయకులు ఆనంద్, షరీఫ్,సింగసాని బుజ్జి, కొట్టాలపల్లి రామకృష్ణ, నాగేంద్ర, అలాంగీర్ బాషా, మారయ్య, భూపాలం రాఘవ,టీడీపీ నాయకులు లకిడి విజయ్ భాస్కర్, శివయ్య స్వామి, లాయర్ ప్రసాద్,టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు ఝాన్సీ జహంగీర్ బాషా, బిగ్బాస్,మస్తాన్ బాబు, బద్వేల్ నీటి సంగం అధ్యక్షులు సురేంద్ర, ఉపాధ్యక్షులు , ,గనుమంతు రాజేష్, సింగసాని రమణయ్య, నాగభూషణం, గంట వెంకటయ్య, టీడీపీ 35 వా వార్డ్ తుడిమేళ్ల సురేష్ ,బలిజ సంగం అధ్యక్షులు సింగం శెట్టి రమణ, ప్రశాంత్, కొంకుల రవి, మంచా పెద్దయ్య పాల్గొన్నారు..

## లెనిన్ నగర్ లో కార్మిక సంఘాలు నిరసన

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 09 :**




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ పరిధిలోని లెనిన్ నగర్ ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ ఎఫ్ టి యు (న్యూ) నాయకులు కొండారెడ్డి చెన్నయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) నీలాద్రి రాంబాబు మాట్లాడుతూ గత శతాబ్ద కాలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి, నాలుగు కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వాటిని నిర్బంధంగా అమలు చేస్తుందని అన్నారు. అందుకు నిరసనగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సావిత్రిక సమ్మెను పిలుపునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కోటయ్య, పుల్లమ్మ, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, అక్కమ్మ, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వీధి డోర్ టు డోర్ తిరగడం జరిగినది వార్డు

## ప్రజలు సంతోషి వ్యక్తం పరిచారు తల్లికి వందనం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలో 152 బూత్ డోర్ టు డోర్ ముఖ్యమంత్రి నారా

చంద్రబాబు నాయుడు యుడు సూచనల మేరకు మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు మరియు సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ సూచనల మేరకు కంబగిరి వీధి ముస్లిం వీధి డోర్ టు డోర్ తిరగడం జరిగినది వార్డు ప్రజలు సంతోషి వ్యక్తం పరిచారు తల్లికి వందనం మరియు గ్యాస్ డబ్బులు మాకు అకౌంట్లో పడినది కానీ వీధిలైట్లు మరియు కాలువలు మొదలైనవి ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు చేయించడం జరిగినది 152వ బూత్ ఇంచార్జ్ విజయ భాస్కర్ యాదవ్ మరియు నరసింహా రెడ్డి గారు చరణ్ గారు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌలిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు.

ఉదయం న్యూస్



# కేటీఆర్కు సీఎంతో పోలికా?

**ఉదయం న్యూస్ వనపర్తి**



.అభివృద్ధిపై చర్చకు రా అంటూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సవాల్రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలల కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 60వేల ఉద్యోగాలిచ్చాం.లక్ష ప్రైవేటు ఉద్యోగాలిచ్చాం. ప్రెస్లో మాట్లాడే కేటీఆర్ ఎల్బీ స్టేడియానికి వస్తే 60వేల ఉద్యోగులను లెక్కపెట్టి చూపిస్తామంటే అక్కడకు రాడు, అసెంబ్లీకి రమ్మంటే అక్కడకూ రాడంట. కొడంగల్ వస్త, గజ్వేల్కొస్త, సిరిసిల్లకొస్త అంటూ బీరాలు పోతున్నారంటూ వనపర్తి శాసనసభ్యులు గౌరవ తూడిమేగా రెడ్డి గారు విమర్శించారుమంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్, %జవీ=ఖీ% లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు11295500 కోట్ల రూపాయల విలువగల 517 %జవీ=ఖీ% చెక్కులను,20423664 కోట్ల రూపాయల విలువ గల 204 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ఏమి పుడంగి కాదుఆయన సిరిసిల్ల ఎమ్మెల్యే, నేను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని. వనపర్తి నుంచి సవాల్ చేస్తున్నాంమాతో చర్చకు రా. 60వేల పుస్తకాలు చదివిన మీ అబ్బను తీసుకుని అసెంబ్లీకి రా. అక్కడ చర్చిద్దాం.మీకు సీఎం రేవంత్ రెడ్డికి పోలికా? ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.

అదేవిధంగా గడచిన 18 నెలల్లో కాలంలో వనపర్తిలో రూ.10.33కోట్ల విలువ చేసే 4776 సీఎంఆర్ఎఫ్ చెక్కులిచ్చాం. 10 విడతలుగా రూ.39కోట్ల విలువ చేసే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 3863 చెక్కులిచ్చాంఅనారోగ్యంతో బాధపడుతూ పెద్దమొత్తంలో ఖర్చు భరించలేని పేదలు 230 మందికి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందేందుకు రూ. 4కోట్ల విలువ గల ఎల్ఓసీలు ఇచ్చాం.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి మన జిల్లాతో ఉన్న అనుబంధం కారణంగా ఇవన్నీ చేసుకుంటున్నాం.

ఇంకా అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు ఈ మధ్యకాలంలో జనం వాతవెడితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయి ఇంట్ల పడుకున్న వారు ఏదేదో మాట్లాడుతున్నారు. రేపు జరగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్, సర్పంచు ఎన్నికల్లో బీఆర్ఎస్కు అభ్యర్థులు దొరకడం కష్టమే.తాము అన్ని ఎన్నికలలో ఓడిపోనున్నామనే ఫ్రస్టేషన్తోనే ఫోన్ట్యాపింగ్, అన్ని కుంభకోణాల కేసుల్లో ఇరుక్కున కేటీఆర్, వాళ్ల నాయన, బావ హరీశ్రావుల బట్టకాల్చి కాంగ్రెస్ నాయకుల మీద మీద వేస్తుర్రు.వనపర్తిలో కొందరు మిగిలి ఉన్న వారు అది చేయలే, ఇది చేయలే అంటున్నారు.పదేళ్లలో ఒక్క రేషనుకార్డయినా ఇచ్చిర్రా. పుట్టిన, పెళ్లిఅయిన వారి పేర్లను రేషనుకార్డుల్లో చేర్చారా?పదేళ్ల కాలంలో ఒక్క ఇల్లు ఇవ్వలేదు. అప్పుడిచ్చిన ఇందిరమ్మ ఇళ్లే నేటికీ ఉన్నాయి. .బంజారా హిల్స్, జుబ్లీ హిల్స్లో ఉంటే ధనికులు తినే సన్నబియ్యం రేషనుషాపుల ద్వారా ఇస్తున్నాం.ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలకు కట్టుబటి ఉంది.అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే ఒక్కొక్కటిగా హామీలను నెరవేస్తూ వస్తున్నాం.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఉచిత కరెంటు, రాయితీపైన పనిముట్లు, రేషన్ బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ మహిళలకు ఉచిత బస్సువిద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ విద్య, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీల పెంపు, లాంటి అనేక పథకాలు నేడు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఫాతిమా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ హుస్సేన్ పీరా అనారోగ్యంతో మరణించాడనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించాము. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పాము

## పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ కాలనీ, 7వార్డులో పర్యటించిన బి.ఆర్.ఎస్ నాయకులు.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు 7వార్డ్ నందు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా కరెంట్ సరఫరా,మంచినీటి సరఫరా లేక తాము ఇబ్బంది పడుతున్నామని నిరంజన్ రెడ్డి పేదప్రజలను దృష్టిలో పెట్టుకొని నాణ్యవంతమైన డబల్ బెడ్ రూమ్స్ కట్టించారని నేటి పాలకులు కనీస వసతులు కల్పించడంలో విఫలం అయ్యారని బి.ఆర్.ఎస్ నాయకులు విమర్శించారు. వార్డులో నిరంజన్ రెడ్డి హయాములో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు మాత్రమే ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని భవిష్యత్తులో కూడా బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమే తమ బాధలు తీర్చగలదన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి,నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,కంచ.రవి,ఉంగ్లం. తిరుమల్,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, సయ్యద్. జహంగీర్ ,బెంగాలీ .రఘు,నందిమల్ల.రవి,బాలరాజు,గోకం.శివ,నీలస్వామి, డాక్టర్.డ్యానియల్, జానంపేట .శ్రీను,మునికుమార్,అలీం, అనపటి.రాము,ఏ.కె.పాషా,లోకాజిరామకృష్ణ,వజ్రాల. రమేష్,తోట .శ్రీను,కుమ్మరి.రామస్వామి,జానకి రామ్, తదితరులు పాల్గొన్నారు.



## చందాపూర్ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చందాపూర్ గ్రామానికి గల రోడ్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం భూమి పూజ చేశారుMRR నిధుల నుంచి 5 కోట్ల 75 లక్షల రూపాయలతో వ్యయం తో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యవంతంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటి లో సైతం రవాణా సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల చట్టాలను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారం లోకి వచ్చాక కార్మికుల చట్టాలను మారుస్తూ కార్మికుల హక్కులను హరిస్తున్నాడని అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చాడని తక్షణమే కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సమ్మెకు మద్దతుగా పాల్గొని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బ్రహ్మంగారి మఠం %జ్రూ% బాలుర హై స్కూల్ నుండి తహసిల్దార్ కార్యాలయం కు ర్యాలీ గా వెళ్ళి అనంతరం వీఆర్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... నరేంద్ర మోదీ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసే విధానాలు తీసుకువ స్తున్నాడ న్నారు. అదేవిధంగా కార్మికుల హక్కుల హరించే విధంగా కొత్త చట్టాలను రూపొందించి నాలుగు లేబర్ కోణం తెచ్చి కార్మికుల హక్కుల హరించే విధంగా నిర్ణయాలు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్టు సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉన్న మోడీ ప్రభుత్వం లో ఇది ఎక్కడ అమలు కాని పరిస్థితి నెలకొంది అన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి పనిగంటలు పెంచే విధానాన్ని తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అందులో నేనున్నాను ముందు అంటూ రాష్ట్ర ప్రభుత్వం కూడా అందరికంటే ముందుగా 10 గంటల కార్మికుల పనిగంటలు విధానం పెంచడం దారుణం అన్నారు. ప్రధానంగా చేనేత కార్మికులకు ముడి సరుకులు తరలిపించి ఆపుకోకు ప్రోత్సాహకము లేకుండా నేతన్నలకు ఆసరా లేకుండా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తెచ్చి మరింత భారమైన విధానాలు తీసుకొని రావడం జరిగింది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా స్కీం వర్కర్లు అయినటువంటి అంగన్వాడీ ఆశ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి అందకపోవడంతో చాలా దారుణమైన పరిస్థితిలో ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశ మొత్తం నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక రంగం ఏకతాటిపై వచ్చి సార్వత్రిక సమ్మె దిగ్విజయంగా జరపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మోడీ విధానాలు మాని కార్మికులకు శ్రేయస్కరమైన విధానాలు తీసుకురావాలని తనంటే తందానా అనే విధంగా చంద్రబాబు సర్కార్ అనకుండా కార్మికుల హక్కుల బాగుకోసం ముందుండాలని లేకుంటే కార్మికులు ప్రభుత్వాలు తగిన గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు హరి,

సుబ్బమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, మండల ఉపాధ్యక్షులు అరవింద్, అంగన్వాడీ నాయకులు మంజుల, ప్రభావతి, అన్నపూర్ణ, లత, చంద్రకళ, భార్గవి, సందీప్, దేవ పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ నాయకుడు మృతి పట్ల బద్వేలు టిడిపి ఇంచార్జ్ రితీస్ రెడ్డి సంతాపం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఫాతిమా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ హుస్సేన్ పీరా అనారోగ్యంతో మరణించాడనే విషయం తెలుసుకొని బుధవారం వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు బద్వేలు టిడిపి ఇంచార్జ్ రితీస్ రెడ్డి.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు ఆయనతోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి పేద ప్రజలను ఆదుకోవాలి..

మాలల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నెం సుధాకర్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**





ఎస్సీ ఎస్టీ కులాల పైన నాయకులు వివక్షత చూపడం వెంటనే మానుకోవాలని రాష్ట్ర మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం (పెన్నం సుధాకర్ వర్గం) రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్ డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలు ఏమీ కొని తినలేని పరిస్థితి ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను తగ్గించాలని సూచించారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరో పేదలకు ఉచిత వైద్యం అందించగా ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయలేక నీరు కారుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనున్న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు అమలు చేస్తూ ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు కమతం నాగేష్ తాలూకా అధ్యక్షుడు యాదవాడ ఇమ్మానియేల్, వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్, సెక్రటరీ ఓబులేసు ట్రెజరర్ గుర్రం సామెల్, గౌరవ అధ్యక్షుడు సాగర్, మహిళా అధ్యక్షురాలు సుజాత, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేష్, రాయలసీమ అధ్యక్షుడు నేగల యేసు , జిల్లా సెక్రటరీ వినోద్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే గురు పూజ మహోత్సవాలకు తరలి రండి

భక్తులకు శిష్యులకు వెంకటాద్రి స్వామి పిలుపు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




కడప జిల్లా బ్రహ్మంగారి మఠం లో సజీవ సమాధి నిష్ట వహించిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర పాముల వారి మఠంలో గురువారం జరిగే గురుపూజ మహోత్సవాలకు స్వామి వారిభక్తులు ,మా తండ్రి గారైన దివంగత మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి శిష్య బృందం తరలి రావాలని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 8వ తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరిగే గురుపూజ మహోత్సవాలు ఘనంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. గురుపూజోత్సవాలకు భక్తులు శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ గురుపూజోత్సవాలు దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,ఆలయ మేనేజర్ ఈశ్వర చారి ల ఆధ్వర్యంలో జరగనున్నట్లు వెంకటాద్రి స్వామి తెలిపారు. కావున స్వామి వారి భక్తులు, నాన్నగారి శిష్య బృందం పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ గురుపూజోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు .

## గ్రామ పంచాయితీల్లోనీ వి ఆర్ ఓ ,సర్వేయర్ ల పని తీరు పై విచారణ జరపాలి:



సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వీఆర్వో మరియు సర్వేయర్లు చేసిన రెవెన్యూ పనులపై విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని వీఆర్వో మరియు సర్వేయర్లు భూములు ఆన్లైన్లు మరియు కొలతలు, వివాదంలో ఉన్న భూములు మరియు అక్రమంగా ఆక్రమించుకొని స్వాధీనం చేసుకున్న కబ్జాదారుల భూములను కబ్జాదారులకు సక్కపెట్టడంలో ఈ రెండు శాఖల అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి కబ్జాదారులతో కుమ్మక్కై లక్షల రూపాయలు దోచుకుని కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను సైతం కబ్జాదారులకు ఆన్లైన్ చేపించారని వారు పేర్కొన్నారు. ఎక్కడ భూమి కనబడితే అది ఆక్రమించి స్వాధీనం చేసుకోవడం భూకబ్జాదారుల లక్షణమని దానికి వీఆర్వోలు మరియు సర్వేయర్లు ఆక్రమణదారులకు భూములు కట్టబెట్టడంలో కీలక పాత్ర పోషించారని 2019 నుంచి ఇప్పటివరకు వారు చేసిన పని తీరుపై బద్వేలు ఆర్డీవో విచారణ జరపాలని అధికారుల బదిలీలను కొద్ది కాలం వాయిదా వేసి వారి పనితీరుపై విచారణ జరిపి తర్వాత బదిలీలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

బ్రహ్మంగారి మఠం మండలంలో వందల ఎకరాలు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లడానికి ప్రధాన కారణం వీఆర్వోలు మరియు సర్వేయర్లే. వీరు కబ్జాదారులు ఆక్రమించిన భూమిలో ఎవరైనా హక్కు దారులు ఉన్నారా లేదా ఆ భూమి ప్రభుత్వానికి సంబంధించినదా

అని చూడకుండా కాసులకు కక్కుర్తి పడి రాత్రికి రాత్రి ఆన్లైన్ చేపించడంలో వీరు కీలక పాత్ర పోషించారు. జాతీయ రహదారులకు సైతం కేటాయించిన భూముల్లో అక్రమాలు చేసి డబ్బులు కాజేశరని ఆయన అన్నారు. కాబట్టి ఆర్డీవో మరియు జిల్లా కలెక్టర్ బ్రహ్మంగారి మఠం మండలంలోని రెవెన్యూ అధికారుల బదిలీలను కొద్ది కాలం వాయిదా వేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురైన భూముల లిస్టును తీసుకొని ఎవరి పరిధిలో చేశారు. ఏ సంవత్సరంలో చేశారు. అనే లిస్టు ను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు రెడ్డిపల్లి నారాయణ చేజర్ల రవిలు పాల్గొన్నారు

## గర్భవతులకు భోజనాలు ఏర్పాటు చేసిన దేవస్థానం



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో బుధవారం %ూమీహీూ% కార్యక్రమం లో భాగంగా గర్భవతులకు రక్త పరీక్షలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు వారు రోజూ వాడవలసిన మందులను ఏర్పాటు చేశారు అనంతరం బ్రహ్మంగారి మఠం దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, దేవాలయం మేనేజర్ ఈశ్వరయ్య చారి దేవస్థాన సిబ్బంది వారి సౌజన్యంతో డాక్టర్ సంపత్ కుమార్ సహకారంతో బుధవారం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ మెడికల్ ఆఫీసర్ ముచ్చటిస్తూ ఎవరైనా దాతలు ఉంటే ఈ కార్యక్రమం నెలకు ఒక రోజున దాతలు ముందుకు వచ్చి ప్రతి నెల 9వ తారీఖున నిర్వహించే గర్భవతుల కు మెడికల్ చెక్ అప్ రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయవచ్చునని డాక్టర్ సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.గర్భవతులకు అన్నం వడ్డిస్తున్న మేనేజర్ , ఫిట్ పర్సన్

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రమోషన్లు తీసిస్తా... కలెక్షన్లు ఇవ్వండి...

## అన్నదానంలో ప్రమోషన్ల పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపిన టిటిడి అధికారులు

**తిరుమల, జూలై 8 మాయావి న్యూస్:**

తిరుమల కొండపై భక్తులకు ప్రతినిత్యం లక్ష మందికి పైగా అన్న ప్రసాదాన్ని వడ్డిస్తూ నిరంతర సేవలందిస్తున్న సిబ్బందికి సహజంగా అందించాల్సిన ప్రమోషన్లను పారదర్శకంగా అందించకుండా దాన్ని అడ్డుపెట్టుకుని కలెక్షన్లు చేయాలని ఓ అధికారి సిబ్బందితో సమావేశం పెట్టి మరి ఆదేశించిన సంఘటన తిరుమలలో చోటు చేసుకుంది. 30 మంది వంటగాళ్లు, 60 మంది సర్వర్లకు సూపర్వైజర్లుగా ప్రమోషన్లు తీసిచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అందుకు సంబంధించిన ఫైలు ఉన్నతాధికారులకు బోర్డుకు పంపుతానని అందుకోసం మూడు దఫాలుగా పదివేల చొప్పున ఒక్కో ఉద్యోగి 30 వేల రూపాయలు మామూళ్లు అందించడానికి సిద్ధమవ్వాలని సంబంధిత అధికారి ఉద్యోగస్తులతో జరిగిన సమావేశంలో బహిరంగంగా మాట్లాడడం వివాదాస్పదంగా మారింది.
తిరుమల్లోని టిటిడి తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఓ అధికారి మంగళవారం తన చాంబర్లో సిబ్బంది అందరితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇంతకాలం అవుట్సోర్సింగ్ సిబ్బందితోనే కాలం వెళ్లదీస్తూ టీటీడీ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ విశ్రాంత అధికారి ఇప్పుడు చిలక పలుకులు పలుకుతూ ఇంతకాలం మీకంత ప్రమోషన్లు రాకుండా ఇబ్బంది పడ్డారు.. ఇప్పుడు మీకు ప్రమోషన్లు ఇప్పించేందుకు బోర్డుకు ఉన్నతాధికారులకు ఫైలు పంపుతాను. జాగ్రత్తగా పని చేసుకోండి. ఇందుకోసం ఖర్చు అవుతుంది. ఒక ఉద్యోగి 10,000 చొప్పున మూడు దఫాలుగా అంటే 30 వేల రూపాయలు యూనియన్ నేతల ద్వారా ఇచ్చేందుకు సిద్ధం చేసుకోండి... త్వరలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. సిబ్బంది అందరూ కష్టపడి బాగా పని చేయండి..అంతేకాదు ఇకపై మన అన్నదానానికి కొనుగోలు చేసే నెయ్యి టిన్ల ద్వారా కాకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా అవుతుంది... బియ్యం సరఫరా కూడా దాతల ద్వారా కాకుండా నేరుగా మిల్లర్ల ద్వారా అన్నదానానికి తెప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి... ఇటీవలే నోటిఫికేషన్ ఇచ్చిన ఏ సి ఓ ఫుడ్ టెస్టింగ్ అధికారి పోస్ట్ కు ఎవరొచ్చినా భయపడాల్సింది ఏమీ లేదు... త్వరలో కులినరీ యూనివర్సిటీ ద్వారా 30 మంది వంటగాళ్లు ను టీటీడీకి రిక్రూట్మెంట్ చేసుకునే ప్రయత్నం జరుగుతోంది.. అంటూ నాలుగేళ్లుగా ఎక్స్టెన్షన్ పై కొనసాగుతున్న సదరు విశ్రాంత అధికారి తాను ఈ నెలాఖరుకే పదవీ విరమణ చేస్తున్నాననే స్పృహ కూడా లేకుండా సిబ్బందికి టీటీడీ ఈవో, చైర్మన్ హోదాలో ఊహించుకుని ప్రగల్భాలు పలికిన తీరు చూసి సిబ్బంది అందరూ లోలోపల నవ్వుకున్నారు.

# మండలానికి ఐదు ఎంపీటీసీలు ఉండాల్సిందే.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్ జారీరాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ ఎంపీటీసీ డీలిమిటేషన్ కు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసింది.
ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ సృజన. కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచనలతో కూడిన సర్క్యులర్ ను? జారీ చేశారు. కొన్ని గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాలిటీలో విలీనం కావడం, ఇతర పంచాయతీలలో కలపడంతో ఈ పునర్వ్యవస్థీకరణ అవసరమైంది.తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ, చట్టం ప్రతీ మండల ప్రజా పరిషత్‌లో కనీసం ఐదు ఎంపీటీసీలు ఉండాలని చెబుతోంది. ఇందులో భాగంగా ప్రభావిత ఎంపీటీసీలను కొత్త ఎంపీటీసీలుగా క్రమబద్ధీకరించడం లేదా సమీపంలోని ఎంపీటీసీలలో విలీనం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఎంపీటీసీ డీలిమిటేషన్
షెడ్యూల్‌ముసాయిదా ప్రచురణ: 8.07.2025
అభ్యంతరాల స్వీకరణ:8.07.2025 నుంచి 9.07.2025
అభ్యంతరాల పరిష్కారం:10.07.2025 నుంచి 11.07.2025తుది ప్రచురణ: 12.07.2025

# సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. రాజేష్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కె. రాజేష్ పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సి పి అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.

# అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా!!

**ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్:**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**







మోదీ స్ఫూర్తితోనే ఈ సైకిళ్ల పంపిణీ
విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్.నేనూ మీలాగే పేదరికం నుండి వచ్చిన వాడినేతిండికి ఎన్నో ఇబ్బందులు పడ్డా,మా అమ్మానాన్న ఎంతో కష్టపడి మమ్ముల్ని పెంచారుకష్టపడి ఈ స్థాయికి వచ్చిన.మీరు కూడా మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకోండితల దించుకుని చదవండి తల ఎత్తుకునేలా ఉన్నత స్థానాల్లోకి వెళ్తారు.
నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే
50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి
పిల్లలపై నాపై చూపుతున్న అభిమానానికి ఏమిచ్చి రుణం తీర్చుకోను?నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తావిద్యార్థులందరికీ మోదీ కిట్స్ కూడా అందిస్తా.సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికేంద్ర మంత్రిని సత్కరించిన ఎమ్మెల్సీ కొమరయ్య,మూకుమ్మడిగా బండి సంజయ్ కు ముందస్తుగా హ్యాపీ బర్త్ డే శుభాకాంక్షలు చెప్పిన విద్యార్థులు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా సైకిళ్ల పంపిణీబండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం.నెలరోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సైకిళ్ల పంపిణీని పూర్తి చేయనున్న సంజయ్
సైకిళ్లపై రయ్ రయ్ వెళుతూ ఎంజాయ్ చేసిన విద్యార్థులు:అంబేద్కర్ స్టేడియం నుండి ప్రతిమా చౌరస్తా వరకు సైకిల్ తొక్కుకుంటూ జై బండి సంజయన్న అంటూ నినదిస్తూ వెళ్లిన విద్యార్థులు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం
చుట్టారు.
తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ
కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీమేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

# నేను ఒకప్పుడు టీచర్ నే విద్యార్థులను సొంత పిల్లగా భావించాలి:

**జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఉపాధ్యాయులకు సూచించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**





బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కంకర, ఇసుక, రాడ్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.
అనంతరం తొగుట జడ్పీ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు
ప్రభుత్వం రోజువారి మెనూ ను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించ్చిందని నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అలాగే నేను ఒకప్పుడు టీచర్ నే అని విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పి భావి వి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో తొగుట తాసిల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ ఉన్నారు.

# మహిళల కోసం త్వరలో అధినేత్రి వర్క్‌షాప్: పిసిసి చీఫ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**



మహిళల కోసం త్వరలో అధినేత్రి వర్క్‌షాప్ పిసిసి చీఫ్
తెలంగాణ: మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంచడానికి త్వరలో అధినేత్రి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. మహిళలను లీడర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చట్టసభల్లో వాళ్లకు సీట్లు పెరగనున్నాయని అన్నారు. త్వరలో అధినేత్రి వర్క్‌షాప్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని స్పష్టం చేశారు.

# కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

**ఉదయం న్యూస్ :దేవనకొండ జూలై 09**



కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర లు డిమాండ్ చేశారు. బుధవారం వామపక్ష కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా దేవనకొండ లో అంగన్వాడి, ఆశ, హమాలి, ఆటో,రైతు, వ్యవసాయ కూలీలతో కలిసి హార్తల్ కార్యక్రమాన్ని లి ఏఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు ఎం. నరసరావు,ఎం.అశోక్ అధ్యక్షతన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు దాదాపు గంటసేపు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడంలి జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ..... కేంద్రంలో 11 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళల చట్టాలను కాలరాస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి,వాటి స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను, కార్మికులను,వ్యవసాయ కూలీల నడ్డి విరిచేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు ఈ దేశ సంపదను అప్పనంగా అప్పజెప్తున్నారని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి,చాప కంద నీరులా నీరుగారిస్తూ, కుట్రలు చేసి ఎత్తివేసే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలని వారు పిలుపునిచ్చారు. రైతులకు ఉరితాళ్ళులా తయారైన మూడు నల్ల చట్టాలు మరియు కార్మికుల పొట్టలు కొట్టే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలని, డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలకు ప్రభుత్వమే గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. భూములేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఆహార భద్రత కల్పించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి 10 కేజీలకు పెంచాలని, అన్ని రకాల నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడాలని, దళిత ఆదివాసి మహిళల హక్కులను కాపాడాలని, మతోన్మాదానికి దూరంగా పేదలను ఉంచాలని, బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను ఆపాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత మరియు సంక్షేమ చర్యలను అందించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీదేవి తులసమ్మ నాగవేణి అనిత బడే సాహెబ్ రఫీ గోపాల్ గంగన్న వీరాస్వామి రామాంజి బజారి, గాజుల శ్రీనివాసులు, కోదండ హనుమప్ప సుబ్బయ్య శెట్టి యూసుఫ్ బాషా, మహబూబ్ బాషా, సూరి, నాగేష్ ,పాండు, రాయుడు నాగేంద్ర శ్రీనివాసులు జ్యోతిలక్ష్మి లక్ష్మీదేవి మంగమ్మ వీరేంద్ర బడే సాబ్ సుధాకర్ పురుషోత్తం అనేక మంది మహిళలు కూడా పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు సేవలు మరింత వేగవంతం కమలాకూరు ఉన్నత పాఠశాలకు. భరోసా

**ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఈ నూతన డిజిటల్ యుగంలో, సహకార బ్యాంకుల సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ఖాతాదారులకందుబాటులో ఉండేలా చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యం. అందుకే, మేము ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ ఐ ఆధారిత పద్ధతులను ఉపయోగించేందుకు తొలి అడుగులు వేస్తున్నాము.సహకార రంగాన్ని ఆధునీకరించే ఈ చర్యలు, గ్రామీణాభివృద్ధికి బలంగా నిలవాలని మా ప్రభుత్వ ఆశయం.అందుకే బుధవారం గీగా ఏ ఐ. ఇండియా డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ ఉమ్మడి రామ్మోహన్ బాబు.ని మర్యాదపూర్వకంగా కలవడమైనది. తప్పకుండా మీ ఆశయాల సాధనలో సహకరిస్తామని వారు తెలుపడమైనది. తన కుమారుడు గీగా ఎంఎల్, కో ఫౌండర్ సిఈఓ వరుణ్ ఉమ్మడి ( సంప్రిషకో యూ స్ ఏ ) తో విషయాన్ని చర్చిస్తానని తెలిపారు. ఈ సమావేశములో బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం కమలాకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జానపాటి శివనారాయణమ్మ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ కూడా లేకపోవడం, తరగతి గదుల డివాకిళ్లు కిటికీలు సక్రమంగా లేకపోవడం, స్లాబ్ పెచ్చులోడి పడటం తదితర సమస్యలను నా దృష్టికి తీసుకొని రావడం జరిగినది. ఈ పాఠశాల అభివృద్ధి కొరకు నా పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని ప్రధానోపాధ్యాయురాలికి డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి హామీ ఇవ్వడం జరిగినది.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు అక్రమ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మిగతా కార్మికుల డిమాండ్




**ఉదయం న్యూస్ వనపర్తి**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు అక్రమ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మిగతా కార్మికుల డిమాండ్ లను సాధించాలని దేశవ్యాప్త సంఘటిత కార్మికుల సార్వత్రిక సమ్మె కు సంఘీభావం ప్రకటించిన అఖిలపక్ష ఐక్యవేదిక. అధ్యక్షుడు సతీష్ యాదవ్.ఈరోజు పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఏకమై ఉదృతంగా సార్వత్రిక సమ్మెను విజయవంతంగా కొనసాగించాలని అందుకు వనపర్తి లో అన్ని పార్టీల కార్మిక సంఘాలు, యూనియన్లు, నేతలు తలపెట్టిన ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ అఖిలపక్ష ఐక్యవేదిక కూడా పాల్గొన్నది. ఇందులో భాగంగా సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, టిఆర్ఎస్, బి.ఎస్.పి, రైతాంగ పార్టీలకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలు, యూనియన్లు, అలాగే ఉద్యోగ సంఘాలకు సంబంధించిన యూనియన్లు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల నివారణ గురించి కోహెడ మండల కేంద్రంలో నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది:

**కోహెడ ప్రతినిధి ఉదయం న్యూస్**



గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి.యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు,ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్, మాట్లాడుతూ. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కోహెడ మండల కేంద్రంలో కిరాణా షాపులలో టీకొట్లలో పాన్ డబ్బాలు మరియు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా కోహెడ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో విద్యాసామాగ్రి వితరణ

**ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలిఎఫ్ఆర్ఓ కే.యం నయమ్ అలీ**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణంలోని సురేంద్ర నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో బుధవారం ఎఫ్ఆర్ఓ కే,యం, నయమ్ అలీ, డిఆర్ఓ శేషయ్య, ఎఫ్ఎస్ఓ ఖాజావలి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోపా సెక్రెటరీ నాగేశ్వరరావు, తుమ్మలపెంట సురేష్ బాబు, లచేతుల మీదుగా పలువురికి విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కే,యం నయమ్ అలీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు, అప్పుడే పాఠశాలకు, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారన్నారు, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా పాటుపడాలన్నారు, మొక్కలు నాటడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు, సురేంద్ర నగర్ పాఠశాలకు అవసరమైన మొక్కలను తమ సిబ్బంది ద్వారా అందజేస్తామన్నారు, నాటిన మొక్కలను వాటి పరిరక్షణ ఉపాధ్యాయులు బాధ్యతగా తిసుకోవాలని సూచించారు, తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా విద్యాసామాగ్రి అందజేయడం చాలా సంతోషకరమన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్ఆర్ఓ, డిఆర్ఓ శేషయ్య, కు పాఠశాల పీ, యస్ హెచ్ఎం సుబ్బరాజ, హైమావతి, రూత్ హెప్సిబా, నందకిషోర్ రెడ్డి పలువురు శాలువాక వారిని సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది షాజహాన్, మున్న తోపాటు పలువురు పాల్గొన్నారు

## కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను పర్యవేక్షించిన కలెక్టర్:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ తీగల వంతెన సమీపంలో స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి బుధవారం పరిశీలించారు.

16.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ నిర్మాణ పనులు 90 శాతం మేర పూర్తయ్యాయి. పనులను పర్యవేక్షించిన కలెక్టర్ మిగతా పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. భవనంలో అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలు సమకూర్చాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ మునిసిపల్ కార్యాలయంలోని చివరి అంతస్తులో నిర్వహిస్తున్నారు. నగరవ్యాప్తంగా ఉన్న సుమారు 350 సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఇక్కడినుండే పర్యవేక్షిస్తున్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్ డివిజనల్ ఇంజనీర్లు లచ్చిరెడ్డి, అయూబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.

## పోడు భూమి ( ఆర్ ఓ ఎఫ్ ఆర్ )పట్టాలు వెంటనే పంపిణీ చేయాలి.

**అరకులోయ ఉదయం న్యూస్/**




అరకులోయ మండల కమిటీ సభ్యులతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు అటవీ హక్కుల చట్ట ప్రకారం 10 ఎకరాలకు తగ్గకుండా సాగులో ఉన్న రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ఉన్నప్పటికీ ఏ రైతుకి కూడాను రెండు ఎకరాలు మించి పంపిణీ చేయలేదు అరకలోయ మండలంలో అనేక పోరాటాల నడుమ గత ప్రభుత్వం కాలంలో అరకలోయ మండల పరిధిలో 10, 11 డి ఎల్ సి లో మంజూరైన 644 పోడు పట్టాలు రైతులకు వెంటనే పంపిణీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

9 డి ఎల్ సి వరకు పట్టాలు పంపిణీ చేస్తున్నప్పటికీ ఇరగాయి, లోతేరు బొండం, శిరగం పంచాయతీలో అనేకమంది సాగులో ఉన్న రైతులకు ఇంకా ఇంతవరకు ఫోడు పట్టాలు మంజూరు కాలేదు మండలంలో అనేకమంది పోడు పట్టలు పొందకుండా ప్రభుత్వ రాయితీలకు దూరమవుతున్నారు. తక్షణమే మిగిలి ఉన్న ఫోడు సాగు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ .లేని యెడల భవిష్యత్తులో తోడు సాగు చేస్తున్న రైతులతో ఆందోళన చేస్తామని తెలిపారు పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కొర్రా మగ్గన్న ,కిల్లో జగనాదం, గత్తుం బుజ్జిబాబు, పాంగి రామన్న పాల్గొన్నారు.

## కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం పరిశీలన

**సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరుకు సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు పట్ల భవనాల నిర్మాణానికి న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ జ్యూడిషల్ వ్యవస్థ అత్యంత ముఖ్యమైనదని, శాశ్వత భవనాలు నిర్మాణానికి మూడు చోట్ల స్థలాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాడు నా తండ్రి మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి గారు ఏర్పాటు చేసినటువంటి కోర్టు నేటి వరకు కొనసాగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, న్యాయవాదులు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ అంకితభావంతో నిజాయితీగా విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తివనపర్తి జిల్లా**




రావుల గిరిధర్ ఐపీఎస్., జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్సైలు మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుండే విధంగా ఉండాలి ఎస్పీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలను అభినందించిన ఎస్పీశాంతి భద్రతలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు అన్నారు వనపర్తి జులై -09: బుధవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్టేషన్ ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్ ఐ.పి.యస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీ స్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు.

శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలు1. కె, హిమబిందు -ఆత్మకూరు పోలీస్టేషన్

2. దివ్యారెడ్డి - పెబ్బేర్ పోలీస్టేషన్

3. జె. నరేష్ - ఖిలా ఘనపూర్ పోలీస్టేషన్

4. ఎన్, వేణుగోపాల్- వనపర్తి రూరల్ పోలీస్టేషన్ 5. డి. శశిధర్- వనపర్తి టౌన్ పోలీస్టేషన్ 6. కె, భాస్కర్- కొత్తకోట పోలీస్టేషన్ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**అమరావతి,జూలై 9**



ప్రతినెల 9వ తేదీ గర్భిణీ స్త్రీలకు జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినందనీయమని,

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుల సూచనలను పాటించాలని అమరావతి మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అన్నారు .పెదకూరపా డులోని శ్రీకాకతీయ విద్యాసంస్థల సహకారముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీ వివిధ వైద్య పరీక్షల నిమిత్తం వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు బుధవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ హనుమంతరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బిడ్డల కొరకు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమరావతి ప్రాంతంలో జనచైతన్య సమితి చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోసుల సరస్వతి మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యేవరకు వైద్యుల సూచనల మేరకు మందులు బలవత్తరమైన ఆహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి అనారోగ్య సమస్యలురావు అని అన్నారు. ప్రతిరోజు పాలు, ఆకుకూరలు తప్పక తీసుకోవాలని పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ సృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదని ఈ సృష్టికి మూలమే మాతృత్వం అని అలాంటి వారికి పౌష్టికాహారాన్ని అందించి సేవ చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు మద్ది దాత్రి నారాయణ,బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు నేరెళ్ల హనుమంతరావు,ఆసుపత్రి సిబ్బంది మేకల శ్రీనివాసరావు, షేక్ సంసుద్దీన్,గండు నవీన్, మేకల రామారావు అశోక్, జన చైతన్య సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.గర్భిణీ స్త్రీలకు పెరుగన్నం,కోడిగుడ్లు,డ్రై ఫ్రూట్స్ లడ్డులు,ఖర్జూర పండ్లు, మామిడికాయలు,బెల్లంతో తయారుచేసిన కొబ్బరి లౌజ్ పంపిణీ చేశారు.

## జ్యోతిర్మఠంలో వీలునామా ద్వారా మఠాధిపతి నియామకం చెల్లుబాటు అయింది.

**బ్రహ్మం గారి మఠం**

**<u>మఠాధిపతి పై రివిజన్ పిటిషన్</u>**

**దివంగత మఠాధిపతి సతీమణి**

**<u>మారుతీ మహాలక్ష్మి</u>**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



హిందూ సనాతన ధర్మంలో ఆదిశంకరాచార్య స్థాపిత జ్యోతిర్మఠంలో వీలునామా ద్వారా చేసిన నియామకం చెల్లుతుందని పరమానంద సరస్వతి %జం% రాంజీ త్రిపాటి కేసు 21.8.1974 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినదని బ్రహ్మంగారి మఠం- పూర్వ మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి గారి సతీమణి మారుతి మహాలక్ష్మి బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ

బ్రహ్మంగారి మఠం మఠాధిపతి అంశం మీద రివిజన్ పిటీషన్ వేసినట్టు మారుతి మహాలక్ష్మి పేర్కొన్నారు .


పూజ్య ఆదిశంకరాచార్య స్థాపన చేసిన జ్యోతిర్మఠానికి పీఠాధిపతి బ్రహ్మానంద సరస్వతి, వారసుని బహిరంగంగా ప్రకటన చేయకుండా 20.5.1953న స్వర్గస్తులయ్యారని, వారి శిష్యులలో శతానంద సరస్వతి, ద్వారకా ప్రసాద్ శాస్త్రి స్వామి, విష్ణు దేవానంద సరస్వతి, పరమానంద సరస్వతి అనే నలుగురిని వారసులుగా నియామకం చేస్తూ వరుస క్రమంలో పీఠాధిపత్యం వహించమని వీలునామాను 18.12.1952 తేదిన రాయగా, దాని ప్రకారం శ్రీ శతానంద సరస్వతి, పీఠాధిపతులవగా , శ్రీంగేరీ, పూరీ, ద్వారక మఠంల పీఠాధిపతులు ముగ్గురు పైనియామకంను తిరస్కరణ చేసారని, వారు ముగ్గురు పైవీలునామాలోని నలుగురిని కాదని, శ్రీ కృష్ణ బోధాశ్రమం అనే వేద పండితుని ఎంపిక చేసి వారు పట్టాభిషేకం కూడా చేసారని మారుతి మహాలక్ష్మి చెప్పారు. కాగా కృష్ణ బోధాశ్రమం నియమకం కరెక్ట్ అని, పూర్వ మఠాధిపతి బ్రహ్మానంద సరస్వతి వీలునామా ద్వారా పీఠాధిపతైన శ్రీ శతానంద సరస్వతి నియామకం రద్దు చేయమని కోర్టుకు వెళ్ళగా, 21.8.1974న సుప్రీంకోర్టు ఆ నియామకం రద్దు చేయవలసిన అవసరం లేదని కేసు కొట్టివేసినదని, పీఠాధిపతికి వారసుని నియమించే అధికారమున్నదనీ, కావున, వారు చేసిన నియామకం ఫైనల్ అని, వారు మఠం స్థాపకుని గ్రంధాలలో ఏ ఆదారం లేని, 1200 సంవత్సరాల ఆచార వ్యవహారాలకు కట్టుబడవలసిన అవసరం లేదని, ఆజన్మ బ్రహ్మచారి కాని పిల్లలున్న వారిని నియామకం చేయగా, అలాంటి వారు పీఠాధిపతిగా పనికిరారని మఠం స్థాపకులు చెప్పలేదనీ, మిగతా ముగ్గురు పీఠాధిపతుల పాత్ర అవసరం లేదని సుప్రీంకోర్టు అభిపాయపడినట్టు మారుతి మహాలక్ష్మి గారు చెప్పారు.

పూజ్య ఆదిశంకరాచార్య స్థాపన చేసిన 1. శ్రీంగేరీ శారదా మఠం, 2.పూరీ గోవర్ధన మఠం, 3.ద్వారక శారదా మఠం, 4..హిమాలయాలలో జ్యోతిర్ మఠంలలో పీఠాధిపతి 1. దండీ సన్యాసిగా ఉండి, 2. సంస్కృతం, వేద ,వేదాంత విద్యలో పాండిత్యం కలిగి ఉండి. 3. జన్మతః బ్రాహ్మణుడై ఉండాలని నియమం ఉండగా, 1200 ఏళ్లుగా ఆజన్మ బ్రహ్మచారిని పూర్వ పీఠాధిపతులు నియమకం చేస్తు రాగా, జ్యోతిర్మఠ పీఠాధిపతి పూజ్య బ్రహ్మానంద సరస్వతి, వీలునామా ద్వారా పీఠాధిపతిగా నియమించిన, శ్రీ శతానంద సరస్వతి ఆజన్మ బ్రహ్మచారి కాదని, పెళ్ళయి పిల్లలున్నారనీ , 4 మఠాలలో 1200 సంవత్సరాలుగా పీఠాధిపతులు అనుసరించిన ఆచారం కూడా పూజ్య బ్రహ్మానంద సరస్వతి అనుసరించలేదని, సుప్రీం కోర్టుకూడా అది తప్పనలేదని మారుతి మహాలక్ష్మీ గారు చెప్పారు.

బ్రహ్మంగారి మఠంలో వీరనారాయణమ్మ సంతతి వారు మఠాధిపతులవ్వాలనే రూల్ ఉండగా, మిగతా విషయాలకు ప్రాధాన్యత లేదని వారసుని ఎంపిక మఠాధిపతి భాద్యతని వారు మాత్రమే ఎంపిక చేయాలని ఆమె అభిప్రాయ పడ్డారు.పూర్వ మఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ వసంత వెంకటేశ్వర స్వాముల వారిచే, వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆత్మ ప్రబోధంతో నియామకం కాబడి మఠం ఆచార వ్యవహారాలలో వారి వద్ద శిక్షణ పొందిన శ్రీ గోవిందస్వామి నియామకం అమలు జరగకుండా కొందరు వివాదాలు చేయడంతో హైకోర్టులో వేసిన కేసులో డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు మీద రివిజన్ అప్పీల్ వేయడం జరిగినదని మారుతి మహాలక్ష్మీ చెప్పారు.

# గ్రామాలలో పొలంపిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని సెట్టివీడు మరియు చింతలచెరువు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ మొక్కజొన్న, మినుము పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ముఖ్యంగా మొక్కజొన్నలో సాగు ప్రారంభంలో ఎరువుల యాజమాన్యం కీలంకం కాబట్టి.. ముందుగా నేలను 3,4సార్లు బాగా దున్ని, ఆఖరిదుక్కిలో బాగా చివికిన పశువులఎరువు 10 టన్నులు వేసి, కలియదున్నుకోవాలి.ఎకరా మొక్కజొన్నకు 72 నుంచి 80 కిలోల నత్రజని, భాస్వరం 24 కిలోలు, పొటాష్ ఎరువులు 20 కిలోలు, జింక్ సల్ఫేట్ అవసరం అవుతుంది.ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ను ప్రతి రెండు, మూడు పంటలకొకసారి దుక్కిలో వేసి కలియదున్నితే మంచి దిగుబడలు సాధించే అవకాశం ఉంటుంది.అధిక నత్రజని ఎరువులైన యూరియ వాడకం వలన మొక్క పచ్చగా కనిపించిన పురుగులు మరియు తెగుళ్ళ బెడద అధికం గా ఉంటుంది, కనుక సమగ్ర ఎరువుల యాజమాన్య పద్దతుల పాటించడం ఉత్తమం.అదే విధంగా ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పంటల భీమా పథకంలో వాతావరణ ఆధారిత పంటలఒన వేరుశనగ మరియు పత్తి పంటలకు రైతులు తమ వాటా ప్రీమియం ను ఈ నెల 15 లోపు మరియు దిగుబడి ఆధారిత పంటలైన మినుము, వరి, జొన్న పంటలకు ప్రీమియం ను ఈ నెల 31 లోపు మీ సమీప మీ సేవా కేంద్రం నందు కాని బ్యాంకు నందు కాని చెల్లించి నమోదు చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.




## హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దీని రన్-టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, -క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు.

'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ- ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు- బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ - మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం

## కీరవాణి పితృ వియోగం

### తండ్రి శివశక్తి దత్తా కన్నుమూత



ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి కోడూరి శివశక్తి దత్త మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. గేయ రచయిత, స్క్రీన్ రైటర్‌గా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందారు. శివశక్తి దత్త అసలు పేరు కోడూరి సుబ్బారావు, అక్టోబర్ 8 1932లో కొవ్వూరులో జన్మించారు. టాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళికి శివశక్తి దత్త పెదనాన్న అవుతారు. కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటి నుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చారు. కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు. నాగార్జున నటించిన జానికి రాముడు చిత్రానికి పనిచేశారు. నల్లా నల్లాని కళ్ల' పాట నుంచి ఛత్రపతి మన్నేల తింటివిరా, రాజన్న అమ్మా అవని గతేడాది వచ్చిన హనుమాన్ థీమ్ సాంగ్ వరకూ ఎన్నో హిట్ పాటలకు సాహిత్యం అందించారు. బాహుబలి 1 మమతల తల్లి, ధీవర, బాహుబలి 2 సాహోరే బాహుబలి, ఎన్టీఆర్: కథానాయకుడు కథానాయక, ఆర్‌ఆర్‌ఆర్ రామం రాఘవమ్, హనుమాన్ అంజనాద్రి థీమ్, పాటలను ఆయనే రాశారు. శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు.

## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా



విలన్‌గా హాలీవుడ్ నటుడువిల్ స్మిత్ అంటూ ప్రచారం పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.



## రాజమౌళి..మహేశ్ బాబు కాంబో

సినిమాపై కనిపించని ప్రచారం రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృద్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో -ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు.

## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్



డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటు-ంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,